క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

కనిగిరి రూరల్: పట్టణంలోని శఖవరం, చింతలపాలెం గ్రామాల్లో శనివారం విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు విద్యుత్ ఏఈ పవన్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 28వ తేదీ ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ లైన్ మరమ్మతుల కారణంగా సరఫరా నిలిపివేస్తున్నామన్నారు. విద్యుత్ వినియోగదారుల విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

ఆర్‌బీకేల్లో ఇ- క్రాప్ రైతుల జాబితా

కొండపి (సింగరాయకొండ): మండలంలోని ఆర్‌బీకేల్లో ఖరీఫ్‌లో పంటలు వేసిన ఇ- క్రాప్ రైతుల జాబితాను ప్రదర్శిస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి విజయకుమార్ తెలిపారు. కొండపి మండలంలోని పెట్లూరు గ్రామ ఆర్‌బీకేలో శుక్రవారం జాబితాను ప్రకటించారు. అభ్యంతరాలు ఉంటే రైతులు లిఖిత పూర్వకంగా వీఏఏలకు అందజేయాలని సూచించారు. ఎంపీటీసీ ఏ. కోటిరత్నం, ఐఏఏబీ చైర్మన్ సి.హెచ్ శ్రీనివాసుల రెడ్డి, వీఏఏ పద్మ, సి.హెచ్ ప్రసాదరెడ్డి పాల్గొన్నారు.

అందుబాటులో పంట నమోదు జాబితా

కందులూరు ఆర్బీకేలో బాలితా పరిశీలిసున్న ఏఓ స్వర్ణలత, రైతులు

టంగుటూరు: మండలంలోని అన్ని గ్రామ ఆర్బీకేల్లో 2023 ఖరీఫ్ సీజన్లో పంట నమోదు చేసి బాబిత ప్రదర్శించామని వ్యవసాయాధికారి స్వర్ణలత తెలిపారు. కందులూరు, మల్లవరప్పాడు ఆర్బీకేలను శుక్రవారం పరిశీలించారు.

బ్యారన్ రిజిస్ట్రేషన్ల గడువు పొడిగింపు

జరుగుమల్లి: పొగాకు రైతులు బ్యారన్‌లకు రిజిస్ట్రేషన్, రెన్యువల్ చేసేందుకు షెడ్యూల్ పొడిగించారని కొండపి పొగాకు బోర్డు వేలం నిర్వహణాధికారి జి.సునిల్ కుమార్ తెలిపారు. శుక్రవారం మాట్లాడుతూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఎస్సీల సమావేశం రేపు

సింగరాయకొండ: టంగుటూరు వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఆదివారం ఉదయం 9 గంటలకు ఎస్సీ సామాజిక వర్గం వారితో నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ కార్యాలయ ప్రతినిధులు శుక్రవారం తెలిపారు. నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు ముఖ్య అతిథిగా పాల్గొంటారని, సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు.

నేడు వల్లూరమ్మ ఆలయం మూసివేత

టంగుటూరు: జిల్లాలో ప్రసిద్ధిగాంచిన వల్లూరమ్మ ఆలయం రాహుగ్రస్త చంద్రగ్రహణం సందర్భంగా శనివారం సాయంత్రం 5 గంటల నుంచి ఆలయం మూసివేస్తామని ఆలయ ఈఓ బి. రమేష్ శుక్రవారం తెలిపారు. ఆదివారం ఉదయం యథావిధిగా దర్శనం ఉంటుందన్నారు.

జరుగుమల్లి: మండల పరిధిలోని కామేపల్లి పోలేరమ్మ దేవాలయంలో శనివారం సాయంత్రం ఐదు గంటలకు ఆలయ తలుపులు మూసి వేయనున్నట్లు ఆలయ ఈఓ రావెళ్ళ శివ శంకర్ తెలిపారు. ఆదివారం ఆలయ తలుపులు తెరచకుంటాయన్నారు.

సింగరాయకొండ: పాతసింగరాయకొండ శ్రీ వరాహలక్ష్మీనరశింహస్వామి ఆలయాన్ని శనివారం మూసి వేస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు ఉదయగిరి వెంకట లక్ష్మీ నరశింహాచార్యులు తెలిపారు. ఆదివారం ఉదయం దర్శనం చేసుకోవచ్చని వివరించారు.

మహిళలకు టైలరింగ్ శిక్షణ

టంగుటూరు: గ్రామీణాభివృద్ధి, సవయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు టైలరింగ్‌లో శిక్షణ ఇస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ ప్రతాప్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. ఒంగోలు భాగ్య నగర్‌లో 2023 నవంబర్ 8 నుంచి డిసెంబర్ 7 వరకు ఉచిత శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తారన్నారు. వివరాలకు 9573363141 ఫోను నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

ఆయిల్ ఫిల్లింగ్ స్టేషన్‌కు నిధులు మంజూరు చేయాలి

పామూరు: మండల కేంద్రమైన పామూరు సింగిల్‌విండో కార్యాలయంకు మంజూరైన డీజిల్, పెట్రోల్ ఆయిల్ ఫిల్లింగ్ స్టేషన్‌కు నిధులు మంజూరుచేయాలని పీడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ వైఎం.ప్రసాద్‌రెడ్డిని కోరినట్లు పామూరు సింగిల్‌విండో ఛైర్మన్ పువ్వాడి వెంకట సుజాత తెలిపారు. ఈమేరకు శుక్రవారం ఒంగోలులోని పీడీసీసీ బ్యాంకు కార్యాలయంలో ఛైర్మన్‌ను కలిసి నిధులు మంజూరుకోరుతూ వినతిపత్రం అందజేశామన్నారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించారని త్వరలో నిధుల మంజూరుచేయిస్తానని హామీ ఇచ్చారన్నారు. ఆమె వెంట మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, పూనాటి ప్రభాకర్, ఆదినారాయణ ఉన్నారు.

ప్రతి ఇంటా సంక్షేమ కాంతులు

● ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్

సంక్షేమ పథకాల లబ్ధి బుక్‌లెట్ అందచేస్తున్న ఎమ్మెల్యే బుర్రా

కనిగిరి రూరల్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రతి ఇంటా సంక్షేమ కాంతులు విరజిల్లుతున్నాయని ఎమ్మెల్యే, ఎన్జీ రంగా వర్శిటీ బోర్డు మెంబర్ బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. పీసీపల్లి మండలం గుంటుపల్లిలో శుక్రవారం రాత్రి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ పార్టీల కతీతంగా సంక్షేమ పథకాలను అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు. ప్రభుత్వం చేపట్టిన నవరత్నాల పథకాలతో ప్రతి ఇంట్లో రూ.లక్ష నుంచి రూ.20 లక్షల వరకు లబ్ధి చేకూరినట్లు చెప్పారు. టీడీపీ పాలనలో దోచుకో.. దాచుకో.. పంచుకో తప్ప అభివృద్ధి శూన్యమన్నారు. పచ్చచొక్కాల వారికే సంక్షేఫలాలు దక్కేవన్నారు. కానీ నేడు వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అర్హతే ప్రమాణికంగా సంక్షేమ పథకాలను అందచేస్తున్నట్లు చెప్పారు. సంక్షేమ పథకాల అమలతో దేశంలోనే ఆదర్శ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలిచారన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా సుపరిపాలన సాగిస్తున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే బుర్రా ఇంటింటికీ తిరిగి సమస్యలు తెలుసుకున్నారు. గడప గడపకు వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధి బుక్‌లెట్‌ను అందచేశారు. తొలుత సర్పంచ్ శేషం పేరమ్మ, నరాల తిరుపతిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు జీ బొర్రారెడ్డి, ఓకేరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ శీలం సుదర్శన్‌లు ఎమ్మెల్యే బుర్రాకు స్వాగతం పలికి, ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు మహేష్ నాగ్, పర్సూరి రమేష్, జ్యోతి, తిరుపతిరెడ్డి, వై మోహన్‌రెడ్డి, చల్లా వెంకటేశ్వర్లు, మహేంద్రా, గుడిమెట్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎడ్లూరపాడు లో రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అశోక్‌బాబు

మహిళల ఆర్థికాభివృద్ధే లక్ష్యం

సింగరాయకొండ: మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి లక్ష్యమని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు అన్నారు. మండల కేంద్రంలోని గ్రామ సచివాలయం-3 పరిధిలోని మండల పరిషత్ మోడల్ స్కూలులో డ్వాక్రా మహిళలకు మహిళా సాధికారతపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు. 35 సబ్సిడీపై సుమారు 10 లక్షల రూపాయల వరకు ఎటువంటి హామీలు లేకుండా వ్యక్తిగత పూచీపై బ్యాంకు ద్వారా రుణ సౌకర్యం అందిస్తుందని వివరించారు. ఈ రుణంతో ఎన్నో రకాల యూనిట్లు ఏర్పాట్లు చేసుకోవచ్చన్నారు. ఇప్పటివరకు 500 మంది వివిధ యూనిట్లు ఏర్పాటు చేసుకునేందుకు దరఖాస్తు చేసుకున్నారని డీపీఎం డేవిడ్ వివరించారు. డీపీఎం సుబ్బారావు, వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి, ఏపీఎం డి. జయరాజ్, వీఓ సంఘాల అధ్యక్షులు పఠాన్ మస్తాన్‌బీ, షేక్ రజియా, పి. ప్రభావతి, షేక్ షాఫి, షేక్ పటేల్, పఠాన్ రియాజ్, షేక్ సలీంభాషా, రాజు వెంకటేశ్వరరెడ్డి, పీవీ రెడ్డి పాల్గొన్నారు.

సింగరాయకొండ: డ్వాక్రా మహిళలతో మాట్లాడుతున్న వరికూటి

అభివృద్ధి వైపు గ్రామాలు

జరుగుమల్లి: వైఎస్సార్ సీపీతో గ్రామాలు అభివృద్ధి బాట పట్టాయని కొండపి నియోజక ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు అన్నారు. ఎడ్లూరపాడులో రైతు భరోసా కేంద్రాన్ని, హెల్త్ సెంటర్‌ను శుక్రవారం ప్రారంభించారు. అనంతరం గ్రామ సచివాలయ ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. జరుగుమల్లి రెండో వైస్ ఎంపీపీ చుండి శ్రీలత శ్రీనివాసరావు, పిన్నిక శ్రీనివాసరావు, చుండూరి సురేష్, ఉండవల్లి నరేష్, వల్లూరి కోటయ్య, ఎంబీసీ డైరెక్టర్ పుట్టా వెంకట్రావు, చింతపల్లి హరిబాబు, బత్తిన మనోహరు, తాటికొండ రామచంద్రరావు, కొమ్మాలపాటి మధు, దుంపా అనిల్ కుమార్ రెడ్డి, జరుగుమల్లి సర్పంచి కసుకుర్తి పున్నారావు , ఎంపీడీఓ కె.జలజాక్షి పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి ఆరోగ్య రక్ష

మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

కట్టకిందపల్లెలో మెడికల్ కిట్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ, ఎంపీడీఓ, నాయకులు

కనిగిరి రూరల్: రాష్ట్రంలోని ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి లక్ష్యమని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. పట్టణంలోని 20 వార్డు జెడ్పీ బాలికోన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ పసుపులేటి దీప అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ ఆరోగ్య సేవలను ప్రతి ఒక్కరికీ చేరువ చేయాలన్నదే ప్రభుత్వ ధ్యేయమన్నారు. మున్సిపల్ కమిషనర్ డీవీఎస్ నారాయణరావు మాట్లాడుతూ పేదలకు ఆరోగ్య సురక్ష పథకం రక్షణ లాంటిదన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైద్య శిబిరంలో వైద్యులు పరీక్షలు చేసి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు ఎస్‌కే ఖాజా, కౌన్సిలర్లు శ్రీ రామ సతీష్, పీ దీప, దాసరి మురళీ, రామనబోయిన శ్రీనివాసులు, సయ్యద్ రిజ్వాన ఖాలక్, మాజీ ఏఎంసీ డైరెక్టర్ బొట్టు శ్రీను నాయుడు, గ్యాస్ సందాని, కంటు గురవయ్య, సీడీపీఓ సరోజని సిబ్బంది పాల్గొన్నారు.

పామూరు: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు వరం లాంటివని ఎంపీపీ గంగసాని లక్ష్మి, పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ పువ్వాడి వెంకట సుజాత అన్నారు. మండలంలోని పడమటి కట్టకిందపల్లె ఎంపీయూపీ పాఠశాలలో ఆరోగ్యసురక్ష వైద్యశిబిరం ఎంపీడీఓ ఊట్ల శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ధనిక, పేదా తేడా లేకుండా ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్యసేవలు అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నారన్నారు. డాక్టర్ రవళిప్రియాంక, విజయ్‌కుమార్, కవిత, ప్రసన్నకుమార్‌లు 476 మందికి వైద్యపరీక్షలు నిర్వహించగా ఎంపీపీ, నాయకులు చేతులమీదుగా మందులు పంపిణీచేశారు. అనంతరం పౌష్టికాహార ప్రదర్శన స్టాల్‌ను పరిశీలించారు. సర్పంచ్ చల్లా రత్తమ్మ, ఎంపీటీసీ గట్లా శివకుమారి, కోఆప్షన్ నాయబ్‌రసూల్, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, గట్లా విజయ భాస్కర్‌రెడ్డి, షేక్.అబ్దుల్‌రహీం, గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డి, పీఎస్.షేక్.జాని, జె.గోవిందయ్య, మితికాల నారాయణ, చల్లా శివయ్య, సీహెచ్‌ఓలు బ్రహ్మానందం, పి.శ్రీధర్, సూపర్‌వైజర్ పార్వతి, ఎంఎల్‌హెచ్‌పీ అనంతలక్ష్మి, బద్దిపూడి మార్కు, శ్రీరాం శ్రీను, సూరి పోగు మాల్యాద్రి, ప్రహ్లాద, మహానంద, మితికాల బాలక్రిష్ణ, రేగులగడ్డ మాలకొండయ్య, సచివాలయ, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపీపీ మాధవరావు

కొండపి (సింగరాయకొండ): కొండపి మండలం కట్టావారిపాలెం గ్రామ సచివాలయం పరిధిలో మాగుంట సుబ్బరామిరెడ్డి డిగ్రీ కాలేజీలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో 325 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. వైస్ ఎంపీపీ రావులపల్లి కోటరాజు, డాక్టర్ పి అనూష, డాక్టర్ ఐ. ప్రియాంక, డాక్టర్ లీనారాఫెల్, డాక్టర్ ఐ. దివ్య, డాక్టర్ జి. రేష్మి, బొక్కిసం సుబ్బారావు పాల్గొన్నారు.

రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవండి

రక్తదాన శిబిరంలో ఎస్సై, పోలీసు సిబ్బంది

కనిగిరి రూరల్: రక్తదానం చేసిన ప్రాణదాతలుగా నిలవాలని కనిగిరి ఎస్సై మాధవరావు అన్నారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో జరిగిన రక్తదాన వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కనిగిరి, హెచ్‌ఎంపాడు ఎస్సై మాధవరావు, బసవరాజులు మాట్లాడుతూ రక్తదానం ఇతరుల ప్రాణాలు కాపాడటమే మాత్రమే కాకుండా వారి ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని తెలిపారు. రక్తదానం చేయడం వల్ల అనేక ప్రయోజనాలు కల్గుతాయని వివరించారు. వైద్య శిబిరంలో సుమారు 50 మంది రక్తదానం చేశారు.

పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయాలి

పెదరాజుపాలెంలో విద్యార్థులకు సూచనలిస్తున్న ఎంఈఓ కొండారెడ్డి

సీఎస్‌పురం (పామూరు): జాతీయ స్థాయిలో నిర్వహించే విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల పరీక్షలో సత్తా చాటేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని ఎంఈఓ రాజాల కొండారెడ్డి అన్నారు. మండలంలోని పెద రాజుపాలెం జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలను శుక్రవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. మండలంలోని 33 పాఠశాలల్లో 3, 6, 9 తరగతులు చదువుతున్న విద్యార్థులకు వచ్చే నెల 3వ తేదీన తెలుగు, గణితం, ఆంగ్లం, సబ్జెక్టులపై నాస్ పరీక్ష జరుగుతుందన్నారు. విద్యార్థుల కనీస సామర్థ్యాలను అంచనా వేసేందుకు జాతీయ స్థాయిలో ఈ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల సామర్థ్యాల పెంపునకు ఉపాధ్యాయులు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అమలుచేయాలన్నారు. ఈసందర్భంగా ఆయన విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి పరీక్షపై విద్యార్థులకు పలు సూచనలు చేశారు. పాఠశాల హెచ్‌ఎం నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కస్తూర్బా పాఠశాల ఆకస్మిక తనిఖీ

పాఠశాలల్లో రికార్డులు పరిశీలిస్తున్న జీసీడీఓ

హనుమంతునిపాడు: స్థానిక కస్తూర్బా పాఠశాలను జిల్లా జీసీడీఓ ప్రమోద శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. తొలుత విద్యార్థుల మధ్యాహ్న భోజనం పరిశీలించారు. ప్రభుత్వం ఇస్తున్న మెనూ ప్రకారం భోజనం ఇస్తున్నారా లేదా అని బాలికలను అడిగి తెలుసుకున్నారు. భోజనం తిని రుచి చూశారు. అనంతరం మెనూ నిర్వహణ రికార్డులు, ఉపాధ్యాయుల హాజరు, సిబ్బంది హాజరు రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలల్లో అన్ని మౌలిక వసతులు సక్రమంగా ఉంచాలన్నారు. తాగునీరు, మరుగుదొడ్లు, పాఠశాల పరిసరాలు శుభ్రంగా ఉంచాలన్నారు. మెనూ అమలు తేడా వచ్చినట్లు ఫిర్యాదులు వస్తే శాఖపర చర్యలు తప్పవని హెచ్చరించారు. బాలికలకు విద్యతోపాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. బాలికలకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఎస్‌ఓ ఇందిరా సుహాషిని, ఉపాధ్యాయులు ఉన్నారు.

తెల్లదోమ నివారించాలి

కంది పంటను పరిశీలిస్తున్న జిల్లా వనరుల కేంద్ర అధికారి అన్నపూర్ణ

మర్రిపూడి: మండలంలో సాగుచేసిన మిరప పంటలకు ఆశించే తెల్లదోమ, తామరపురుగు పట్ల మిరప రైతులు జాగ్రత్తగా ఉండాలని జిల్లా వనరులకేంద్రం అధికారి అన్నపూర్ణ తెలిపారు. కెల్లంపల్లి, పన్నూరు, గుండ్లసముద్రం గ్రామాల్లో శుక్రవారం యాజమాన్య పద్ధతులపై శిక్షణ నిర్వహించారు. మండల వ్యవసాయాధికారి సీహెచ్ వెంకటేష్, గ్రామ వ్యవసాయ సహాయకులు ఈర్లచిన్నబాబు, రైతులు పాల్గొన్నారు.

ఆక్రమిత భూముల పరిశీలన

భూములు పరిశీలిస్తున్న తహసీల్దార్, ఎస్సై

హనుమంతునిపాడు: ఆనందపురం అగ్రహారం రెవెన్యూ భూములోని సర్వే నంబర్1లో అక్రమణలు చేసి ఇతర ప్రాంతం వారికి (జీపీ) హక్కు కల్పిస్తూ రిజస్టర్ చేసిన భూములను తహసీల్దార్ ఎస్. హరిబాబు, ఎస్సై శివనాగరాజు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సర్వేనంబర్ 1లో 120 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆనందపురం అగ్రహారానికి చెందిన సూరెబోబాలయ్య, బాలగురవయ్యతోపాటు మరో ముగ్గురు భూమి మాదని గుంటూరు జిల్లా వినుకొండకు చెందిన అనంత కృష్ణకు (జీపీ) జనరల్ ఫవర్ ఆఫ్ అటార్ని హక్కు కల్పించి ఆయన పేరు మీద రిజస్టర్ చేయించారు. ఆ భూమిలో గత 20 ఏళ్లక్రితం పేదలకు ప్రభుత్వం డీకే పట్టాలు ఇచ్చారు. పట్టాదారులు కూడా మాకిచ్చిన భూమి అని కొంత మంది సాగు చేసుకుంటున్నారు. అయితే ఆ గ్రామానికి చెందిన ఐదుగురు ఆక్రమణలు చేసి పట్టాదారులను రాకుండా ఈ భూమి మాదని ఇతరులకు రిజస్టర్ చేయించారు. పట్టాదారులు జిల్లా అధికారులను ఆశ్రయించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు హనుమంతునిపాడు తహసీల్దార్ ఆక్రమణలు చేసి రిజస్టర్ చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి విచారించాలని పోలీసు స్టేషన్‌కు ఫిర్యాదు చేశారు. తహసీల్దార్ ఫిర్యాదు మేరకు ఆక్రమణలు చేసిన వారిపై కేసులు నమోదు చేసి భూములను పరిశీలించి విచారిస్తున్నట్లు ఎస్సై శివ నాగరాజు తెలిపారు.

బీఎల్‌ఓల వద్ద ఓటరు ముసాయిదా జాబితా

సింగరాయకొండ: నియోజకవర్గంలోని ఆరు మండలాల బీఎల్‌ఓల వద్ద ఓటరు ముసాయిదా జాబితా అందుబాటులో ఉంచినట్లు కొండపి నియోజకవర్గ ఇఆర్‌ఓ నారదముని తెలిపారు. నియోజకవర్గంలోని 283 బీఎల్‌ఓ వద్ద ఓటరు ముసాయిదా జాబితా అందుబాటులో ఉంచామని, జాబితాను సరి చూసుకుని డిసెంబరు 9వ తేదీ లోపు మార్పులు, చేర్పులు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని వివరించారు. ప్రధాన రాజకీయపార్టీలకు ఓటరు జాబితాను అందించామని చెప్పారు.

ఎలక్టోరల్ అధికారి నారదముని బదిలీ

కొండపి నియోజకవర్గ ఎలక్టోరల్ అధికారి నారదముని శుక్రవారం బదిలీ అయ్యారు. ఈయన పల్నాడు జిల్లా పులిచింతల ప్రాజెక్టుకు బదిలీపై వెళతారు. ప్రస్తుతం ఆయన స్థానంలో ఎవరినీ నియమించలేదు.

మర్రిపూడి: మండలంలో స్పెషల్ సమ్మెరై రివిజన్ 2024 సంవత్సరానికి సంబంధించిన నూతన ఓటరు జాబితాను ప్రచురించారని తహసీల్దార్ హరిబాబు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. నూతన డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో ఎలాంటి అభ్యంతరాలున్నా స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తెలియజేయాలని సూచించారు.

ఆయిల్ ఫిల్లింగ్ స్టేషన్‌కు నిధులు మంజూరు చేయాలి

పామూరు: మండల కేంద్రమైన పామూరు సింగిల్ విండో కార్యాలయంకు మంజూరైన డీజిల్, పెట్రోల్ ఆయిల్ ఫిల్లింగ్ స్టేషన్‌కు నిధులు మంజూరుచేయాలని పీడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ వైఎం.ప్రసాద్ రెడ్డిని కోరినట్లు పామూరు సింగిల్‌విండో ఛైర్మన్ పువ్వాడి వెంకట సుజాత తెలిపారు. ఈమేరకు శుక్రవారం ఒంగోలులోని పీడీసీసీ బ్యాంకు కార్యాలయంలో ఛైర్మన్‌ను కలిసి నిధులు మంజూరుకోరుతూ వినతిపత్రం అందజేశామన్నారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించారని త్వరలో నిధుల మంజూరుచేయిస్తానని హామీఇచ్చారన్నారు. ఆమె వెంట మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, పూనాటి ప్రభాకర్, ఆదినారాయణ ఉన్నారు.

ఇ-క్రాప్ బుకింగ్ చేయించుకోవాలి

పొన్నలూరులో మాట్లాడుతున్న ఏఓ పూర్ణచంద్రరావు

పొన్నలూరు: ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన పంటల ఇ-క్రాప్ వివరాలను రైతులు తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని ఏఓ టి. పూర్ణచంద్రరావు పేర్కొన్నారు. స్థానిక రైతు భరోసా కేంద్రంలో శుక్రవారం ఇ-క్రాప్ బుకింగ్‌పై రైతులకు అవగాహన కల్పించారు. ఏఓ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన పంటల ఇ-క్రాప్ బుకింగ్ జాబితాను ఆయా రైతుభరోసా కేంద్రాల్లో అందుబాటులో ఉంచామన్నారు.

పబ్లిక్ నోటీసు

నా క్లయింట్ ప్రకాశం జిల్లా, టంగుటూరు మండలం, కారుమంచి గ్రామం నివాసి పోతినేని వెంకట శేషమ్మ ఖాతా నంబర్ 124 కు సంబంధించిన 1.5 ఎకరాల భూమి ఆక్రమణ అయింది అని జిల్లా రెవెన్యూ కోర్టు, ఒంగోలు కేసు నంబర్: D2/792/2023 వ్యాజ్యం కింద ఫైల్ అయ్యి ఉంది. సర్వే నెం - 225-1లో 9.10 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది, దీని కింద 4.55 ఎకరాల భూమి ప్రతివాదులు ఖాతా నంబర్ 6,641 (నాగినేని శ్రీ లక్ష్మి, నాగినేని వరమ్మ) బలవంతంగా భూమిని సాగు చేయడం. ఖాతా నంబర్ 124 (పోతినేని వెంకట శేషమ్మ) భూమిని ఆక్రమించారు. ఖాతా నెం: 6, 641పై భూమిని సాగు చేయడంపై పరిమితి విధించినందున, ప్రతివాదులు వారి స్వంతంగా లేదా కౌలు ద్వారా కింద ఉన్న భూమిని సాగు చేయకూడదని ఇందు మూలంగా తెలియజేయడమైనది.

Potineni Ratna Sekhar
Advocate, ONGOLE.
Cell: 9705260478

ఈ క్రాప్‌లో పంటల నమోదు తప్పనిసరి

పంటల వివరాలను ప్రదర్శిస్తున్న ఏడీఏ

హనుమంతునిపాడు: మండలంలోని వేములపాడు రైతు భరోసా కేంద్రంలో ఖరీఫ్‌లో సాగు చేసిన పంటల వివరాల ఈ క్రాప్ జాబితాను వ్యవసాయాధికారి కేవీ రమణ నోటీసు బోర్డులో ప్రదర్శించారు. ఈ సందర్భంగా కనిగిరి డివిజన్ వ్యవసాయ శాఖ ఏడీఏ వెంకటరమణ మాట్లాడుతూ ఖరీఫ్‌లో సాగు చేసిన పంటల ఈ క్రాప్ నమోదు పూర్తయిందని, వాటిని నోటీసు బోర్డులో ప్రదర్శించామని, రైతులు పరిశీలించుకోవాలన్నారు. ఏఓ కేవీ రావు, వీఏఏలు కొండలు, కాశయ్య, మండల రైతు సంఘ అధ్యక్షుడు శ్యామల సాంబిరెడ్డి రమణారెడ్డి, దేవయ్య, రాము, వెంకటరాజు పాల్గొన్నారు.

వీసీపల్లి: మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాల్లో ప్రచురించిన ఖరీఫ్ -2023 ముసాయిదా జాబితాను రైతులు సరిచూసుకోవాలని వ్యవసాయాధికారి వెంకటస్వామి తెలిపారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వాడుతున్న పంటలకు 2 శాతం యూరియా ద్రావణం, 19,19,19 పిచికారి చేస్తే పంటలను బెట్ట నుంచి కాపాడుకోవచ్చన్నారు.

అర్హులకు సంక్షేమ పథకాలు అందజేయాలి

మాట్లాడుతున్న ఎంపీపీ మాధవరావు

పొన్నలూరు: రాష్ట్ర ప్రభుత్వం ఆశయాలకు అనుగుణంగా గ్రామాల్లోని అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా అధికారులు కృషి చేయాలని ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా శాఖల వారిగా జరుగుతున్న అభివృద్ధి పనులను అధికారులు వివరించారు. అనంతరం ఎంపీపీ మాధవరావు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన కొనసాగిస్తున్నారన్నారు. జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ దాద్దాళి కృష్ణవేణి, ఎంపీడీఓ కల్పన, తహసీల్దార్ శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ కబడ్డీలో కాంస్య పతకం

సింగరాయకొండ-సచివాలయ ఉద్యోగి శ్రీ లక్ష్మిని అభినందిస్తున్న ఎంపీడీఓ షేక్ జమీఉల్లా

సింగరాయకొండ: ఆలిండియా సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్ 2023-24 జాతీయ క్రీడా పోటీలలో సింగరాయకొండ-3 గ్రామ సచివాలయ సంక్షేమ, విద్యా సహాయకులు శ్రీ లక్ష్మి కాంస్య పతకం సాధించింది. ఈ సందర్భంగా శుక్రవారం ఎంపీడీఓ షేక్ జమీఉల్లా మాట్లాడుతూ రాష్ట్రంలోని గ్రామ సచివాలయ ఉద్యోగుల తరఫున శ్రీ లక్ష్మి రాష్ట్ర కబడ్డీ మహిళా జట్టుకు ప్రాతినిధ్యం వహించి ఈ ఘనత సాధించిందన్నారు. ఈఓఆర్‌డీ సుధాకరరావు, ఏపీఓ సి.హెచ్ సుధాకరరావు తదితరులు పాల్గొన్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99122 25431
కందుకూరు డివిజన్
90102 24456
Office mail : sakshiongads@gmail.com